మన ప్రజా అక్షరం న్యూస్

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

TEL TEL - 20684








DIGITAL DAILY NEWS PAPER | 01 మంగళవారం ఏప్రిల్ 2025 | సంపుటి : 02 | సంచిక : 39 | పేజీలు : 08

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM , VIJAYAWADA, VISHAKAPATNAM, TIRUPATHI


# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు



## గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం

## సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్,మార్చి31(ప్రజా అక్షరం):** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ - టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం గడువు పొడిగింపు

## 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన

## అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,మార్చి31(ప్రజా అక్షరం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**హైదరాబాద్, మార్చి31(ప్రజా అక్షరం):** రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని ముచ్చట చెప్పింది. రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాత్రి నుంచి ఏప్రిల్ 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశం ఉందని వెల్లడించింది. భూ ఉపరితలం వేడెక్కడంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఏప్రిల్ 4న వర్ష ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 2, 3 తేదీల్లో పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

## హెచ్‌సియూ భూముల అమ్మకం

# దుర్మార్గం

## కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం

## విద్యార్థుల పోరాటం అభినందనీయం

## భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్




మిగతా 2 లో


## నేటి నుంచి అమల్లోకి

## రానున్న నిబంధనలు

**హైదరాబాద్, మార్చి31(ప్రజా అక్షరం):** హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్? ధరలను పెంచింది. దీని ప్రకారం కారు, జీపు, వ్యాన్, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. దీంతో ప్రస్తుతం కిలోమీటర్‌కు రూ.2.34గా ఉన్న చార్జీలు రూ.2.44కు పెరిగాయి. అదేవిధంగా మినీబస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు వడ్డించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రూ.3.77 నుంచి రూ.3.94కు చేరింది. 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ.6.69 నుంచి రూ.7కు పెంచింది. భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.15.09 నుంచి రూ.15.78కు పెంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1న టోల్‌చార్జీలను సంస్థ పెంచుతూ వస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూన్ నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయి. తాజాగా మరోసారి చార్జీలను పెంచింది.



# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

## నాయకత్వ మార్పు తప్పదు

## ఆర్‌ఎస్‌ఎస్ ఆలోచన కూడా ఇదే

## మోడీ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయ సందర్శనపై

## సంజయ్ రౌత్


2 లో




# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

నాలుగు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు పేకాట ముక్కలు, రూ. 1080 సీజి

పట్టుబడిన 6 మంది పేకాటరాయులపై కేసు నమోదు ఎస్సై కురుమయ్య

నారాయణపేట, మార్చి 31

(ప్రజా అక్షరం ప్రతినిధి )

ఈరోజు మధ్యాహ్నం నమ్మదగిన సమాచారం మేరకు నర్వ గ్రామ శివారులోని బోయపాటి నర్సిములు పొలం దగ్గర పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ నర్వ,సిబ్బందితో వెళ్లి రైడ్ చేయగా అక్కడ పారిపోవుటకు ప్రయత్నించిన వ్యక్తులను పట్టుకొని, జయప్రకాశరెడ్డి, చంద్రయ్య, ఖాజానగౌడ్, నర్సిములు, బోయ లక్సమయ్య, రాజారెడ్డి లను పట్టుకొని నాలుగు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు పేకాట ముక్కలు రూ. 1080 లు పట్టుకొని సీజి చేసి,అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయనైనదని అని ఎస్ కుర్మయ్య తెలిపారు.





# మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

జామియా మసీదులో కెమెరాలాను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణపేట, మార్చి 31

(ప్రజా అక్షరం ప్రతినిధి )




రంజాన్ పండుగ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం అమర చింత మండల కేంద్రంలో సోమవారం రాజవళి దర్గా వద్ద మైనార్టీ సోదరులకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి, బి కే ఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, టీ పిసిసి గీతా సంఘం అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్ లు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జామియా మసీదులో నూతనముగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆయూబ్ ఖాన్, మహేందర్ రెడ్డి,అరుణ్ కుమార్, శ్యామ్,విష్ణు , హన్మంతు నాయక్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని మార్చి 31

(ప్రజా అక్షరం ప్రతినిధి):-




రామగుండం నియోజకవర్గం లోని ముస్లింలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలను స్వీకరించి, విరమణకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగలలో రంజాన్ పండుగ ఒకటి అని తెలిపారు.రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర, సోదరీమణులు భక్తి, శాంతి, సౌభాగ్యంతో జరుపుకోవాలని, ఆకాంక్షించారు.

# పదవీ విరమణ పొందిన పిఓ సారంగపాణి ని సన్మానించిన ఆర్జీ వన్ జీఎం

గోదావరిఖని మార్చి 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

రామగుండం ఏరియా 1 జియం కార్యలయం పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు విధులు నిర్వహించి సోమవారం పదవి విరమణ పొందుతున్న బంగారు సారంగపాణి, సీనియర్ పిఒ ని రామగుండం ఏరియా -1 జియం కార్యలయం సమావేశహాలు నందు వారికి ఆర్జీ 1 జియం డి.లలిత్ కుమార్ పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు.ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ వారు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని,పదవీ విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో,ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం గోపాల్ సింగ్,ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, సిఎంఓఐ ప్రతినిధి క్రాంతి,ఎఐటియుసి ప్రతినిది రాజు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ హనుమంత రావు,శ్రవణ్,ఇతర అధికారులు కుమార స్వామి,ధన లక్ష్మి బాయి,సాయి ప్రసాద్,వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మొదటి పేజీ తరువాయి

# దుర్మార్గం

హైదరాబాద్,మార్చి31(ప్రజా అక్షరం):

హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

మొదటి పేజీ తరువాయి

ముంబై,మార్చి31(ప్రజా అక్షరం):

జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్‌ఎస్‌ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌ఎస్‌ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్‌ఎస్‌ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్‌ఎస్‌ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు. కేవలం మోడీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బిజెపితో సంజయ్ రౌత్‌కు ముందునుంచి పొసగడం లేదు. ఇదికూఆ గమనించాల్సి ఉంది.

# ఖని లక్ష్మీనగర్ వ్యాపారస్తులతో అభివృద్ధిపై చర్చించిన ఎమ్మెల్యే సతీమణి

గోదావరిఖని మార్చి 31

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

రామగుండం నియోజక వర్గంలోని గోదావరిఖని లక్ష్మీనగర్ ప్రాంతంలోసోమవారం వ్యాపారస్తులతో ప్రత్యేకంగా సమావేశమైన రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్.వ్యాపార వృద్ధి, ప్రాంతీయ అభివృద్ధి, ప్రజాసౌకర్యాల అంశాలపై వారితో మంతనాలు జరిపారు.ఈ సందర్భంగా లక్ష్మీనగర్ వ్యాపారులు, దుకాణదారులు తమ దైనందిన వ్యాపార పరిస్థితులను, ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రాంత అభివృద్ధికి రామగుండం ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ,వీధి లైట్లు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ప్రభుత్వం చొరవ చూపుతోందని తెలిపారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ,ప్రతీ అభివృద్ధి కార్యక్రమం వెనుక ప్రజల సహకారం అత్యంత ముఖ్యమైనది. రామగుండం అభివృద్ధిలో భాగస్వా మ్యులుగా ప్రజలు, వ్యాపారులు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి చిన్న సమస్యను మా దృష్టికి తీసుకువస్తే,తగిన పరిష్కారాలు కచ్చితంగా చూపిస్తాం అని తెలిపారు.ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, ఇప్పటివరకు లక్ష్మీనగర్‌లో ఇలాంటి ప్రత్యక్ష



పరామర్శలు జరగలేదు.మనాలి ఠాకూర్ స్వయంగా వచ్చి మా సమస్యలు వినడం మాకు ధైర్యాన్ని కలిగించింది.ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.

# అగ్నిపత్ లో ఆర్మీకి సెలక్ట్ అయిన యువకులకు ఘన సన్మానం

## కృష్ణా, మాగనూరు ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షుడు నల్లె నర్సప్ప

నారాయణపేట, మార్చి 31

(ప్రజా అక్షరం ప్రతినిధి )

అగ్ని వీరులకు క్రిష్ణ, మాగనూర్ ఉమ్మడి బీజేపీ మండల శాఖ తరపున ఘనంగా సన్మానం చేసినట్లు ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షుడు నల్లే నరసప్ప తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్రిష్ణ మండలంలోని ఖందొడ్డి లో ఎర్ర నర్సమ్మ, తాయప్ప కుమారుడు రమేష్, గుడెబల్లూరు గ్రామంలో చాకలి శంక్రమ్మ ఆంజప్ప ల కుమారుడు యోగేష్, అదే గ్రామానికి చెందిన బొంబాయి వెంకటమ్మ, రాంచందర్ గార్ల కుమారుడు శ్రీనివాస్ లు ఇటీవల అగ్నిపత్ లొ ఆర్మీకి సెలక్ట్ అయినందున ఘనంగా సన్మానం చేయడం జరిగిందని నర్సప్ప తెలిపారు. పోటీ ప్రపంచంలో తల్లిదండ్రుల కలలు సాకారం చేస్తూ కష్టపడి చదివి ఆర్మీకి ఎంపిక కావడం అభినందనీయం అని యువకులు వీరిని ఆదర్శం గా తీసుకోని చెడు వ్యాసనాలకు బానిసలూ కాకుండా ఉన్నతమైన లక్ష సాధనకై కృషి చేసి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని చెప్పారు. బిజెపి జిల్లా నాయకులు జయ నందన్ రెడ్డి గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లు తిప్పయ్య, కరిమని తిమ్మప్ప, ఆంజప్ప గౌడ్, ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, మండల సీనియర్ నాయకులు నారాయణ బట్, డీకే కిష్టప్ప, సోమా ప్రకాష్, మస్క వెంకటేష్,యంకప్ప గౌడ్, సోమప్ప గౌడ్,సబ్బుగౌడ్, నల్లె సాయిబాన్నా, ఉప్పరి శరణప్ప,స్థానిక నాయకులు ఉపసర్పంచ్ అశోక్, గుడే బాల్లూరు వెంకటేష్, గ్యానప్ప, బి తాయప్ప తదితరులు పాల్గొన్నారు.





# దేవరకద్రలో కొనసాగుతున్న ప్రతిష్టాపన మహోత్సవాలు..

-ఘనంగా మృత్యుంజయ హోమం..

-మహోత్సవాలకు హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే దంపతులు..

**దేవరకద్ర, మార్చి 31**

**(ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో సోమవారం పట్టణ ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహించారు. దేవస్థానంలో ఈనెల 30 నుండి నూతన శిఖర కళశాలు, నాగదేవత, నవగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలను సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం స్వామివారి సన్నిధిలో అవాహిత మంటపదేవత పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పీఠ సంస్కారం, శ్రీశ్రీశ్రీ108 రేణు సిద్ధ చరంతేశ్వర శివాచార్య మహాస్వామి వారి కరకములచేత యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, బలిహారం, జయాది హోమం, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. - ఎమ్మెల్యే దంపతుల పూజలు.. దేవరకద్రలోని శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో సోమవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో వారు దేవస్థానానికి వచ్చి ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలు హోమాలు, పూజలలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులపై పురహితులు అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. అనంతరం ప్రసాదాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. -నేడు రుద్ర పారాయణం.. దేవరకద్రలో శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య



స్వామి దేవస్థానంలో మంగళవారం విగ్రహ ప్రతిష్టాపన మహోత్స వాలలో భాగంగా రుద్ర పారాయణం పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే గిరిజా కళ్యాణం మహోత్సవం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజ కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. విశేష మహోత్స వాలను పురస్కరించుకొని స్వామివారి దేవసానాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయ మానంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో జరుగు పాలు పూజా కార్యక్రమాలలో పట్టణ ప్రజలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..

-ముస్లిం సోదరులకు దేవరకద్ర ఎమ్మెల్యే శుభాకాంక్షలు..

-దేవరకద్ర, కౌకుంట్ల, కోయిల్ సాగర్ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు..

**దేవరకద్ర, మార్చి 31**

**(ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, కౌకుంట్ల, కోయిల్ సాగర్ లో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ప్రతి ఏడాది రంజాన్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో జరుపుకుంటారు. అందులో భాగంగానే ఈ పండుగను ఎంతో ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవరకద్రలో స్థానిక మజీద్ నుండి సన్నాయి వాయిద్యాల మధ్య ఐకమత్యంతో నూతన వస్త్రాలు ధరించి ముస్లిం సోదరులు కాలినడకన ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రెండు రకాతుల ప్రత్యేక పండుగ నమాజులు చదివారు. నమాజ్ కన్నా ముందు భక్తిశ్రద్ధలతో ఖుద్భవిన్నారు. అనంతరం తమ యోగక్షేమాల కోసం ఆ దేవుడ్ని వేడుకున్నారు. అలాగే ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఇండ్ల వద్దకు వచ్చి తీపి వంటకాలు ఆరగించి ఆనందోత్సాహల మధ్య ఈ పండుగ వేడుకలను జరుపుకున్నారు. -ముస్లిం సోదరులకు దేవరకద్ర ఎమ్మెల్యే శుభాకాంక్షలు.. దేవరకద్రలో సోమవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు వచ్చిన ఎమ్మెల్యేకు ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం సోదరులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రతి ఒక్కరిని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులతో పాటు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. -కౌకుంట్ల, కోయిల్ సాగర్ లలో.. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ తో



పాటు కౌకుంట్ల మండల కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే ఇంట్లో వద్దకు వచ్చి తీపి వంటకాలను ఆరగించి ఆనందో త్సాహాల మధ్య ఈ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో బజరంగ్ దళ్ -వాయుపుత్ర ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం.






**ఓల్డ్ బోయినపల్లి క్రాస్ రోడ్, సికింద్రాబాద్ (మన ప్రజా అక్షరం).**

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ పర్వదినం రోజున ఓల్డ్ బోయినపల్లి క్రాస్ రోడ్ లో భజరంగ్ ధల్- వాయుపుత్ర జిల్లా బోయినపల్లి ప్రకండా శాఖ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పచ్చడి పంపిణి కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం గత 18 సంవత్సరాలు గా ప్రజలకు, వాహన దారులకి ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూ వస్తుంది. ఈ వేదిక గా ఉగాది పండగ గొప్పతనం, షఢ్రుచులని అందరికి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో..బజరంగ్ ధల్ ప్రాంత విద్యార్థి ప్రముఖ్ కొండా శ్రీకాంత్ గారు, నల్లోలా శేఖర్ (జై శ్రీరామ్), జిల్లా కార్యదర్శి యోగానంద రాజు గారు, జిల్లా సంయోజక్ మల్లికార్జున్, నూకల రాజేశ్, నూకల వెంకటేష్, గంపల శివ సాయి కుమార్, సుంకపాక ప్రమోద్, బోయినోళ్ల అనిల్, కర్నె శ్రీకాంత్, నర్సింగ్ రావు,దుడ్డ మహేష్, వి. స్వామి, బేరీ సాయి ప్రసాద్, సాయి కిరణ్, నరసింహ, రవీందర్ , కౌశిక్, మయూర్, వివేక్, మాధవ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శ..

**దేవరకద్ర, మార్చి 31**

**(ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని ఆయా మండలాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలను సోమవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గూరకొండలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండారెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ హుస్సేనప్ప తల్లి ఇటీవల మృతి చెందారు. దీంతో వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి లతోపాటు నాయకులు ఆది హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే అడ్డాకుల మండలం గుడిబండ లో కూడా మాజీ సర్పంచ్ రాచూరి రాంరెడ్డి తల్లి మృతి చెందడంతో ఆ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. అలాగే మృతురాలి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# రంజాన్ పవిత్రత,త్యాగం, శాంతి,సమానత్వానికి ప్రతీక :- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని మార్చి 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రంజాన్ సందర్భంగా గోదావరిఖనిలో సోమవారం శారదా నగర్,రామగుండం,ఎన్ టి పి సి,ఫోర్క్లయిన్ ఈద్గాల వద్ద వేరువేరుగా నిర్వహించిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్రత,త్యాగం,శాంతి, సమానత్వానికి ప్రతీక అని తెలిపారు.మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు.రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఈద్గాలు కాబ్రస్థాన్ ల అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు,షాదీ ఖానా కు 2కోట్ల రూపాయలు విడుదల చేయించడం జరిగిందని అన్నారు.రాజీవ్ యువ వికాస పథకంకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నాలక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఏప్రిల్ 6 శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**వలిగొండ మార్చ్ 31 ప్రజా అక్షరం ప్రతినిధి**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (మత్స్యాద్రి)లోని ఉప ఆలయమైన శ్రీ రామాలయం వద్ద 2.4.2025 నుండి 4.4.2025 శుక్రవారం వరకు నూతన ధ్వజస్తంభన ప్రతిష్ట మహోత్సవం మరియు 6.4.2025 రోజున శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా మత్స్యాద్రి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జయంతి అగ్రో రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభించిన దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు..

**దేవరకద్ర, మార్చి 31 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని రాంపూర్ గేట్ వద్ద సోమవారం జయంతి అగ్రో రైస్ ఇండస్ట్రీస్ ను దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలకు ఇండస్ట్రీస్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గోదావరిఖని మార్చి 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పథకాన్ని ఏర్పాటు చేసి మూడు కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఇదే క్రమంలో రామగుండం కార్పొరేషన్ లో గతంలో ఉన్న 89 వేల కింటాళ్ల సన్న బియ్యం పంపిణీతో పాటు మరో పదివేల కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంతో పాటు కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మార్వో కుమార స్వామి తో పాటు అధికారులు,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



# ఓల్డ్ బోయినపల్లి శ్రీ చాముండేశ్వరి ఆలయం 9వ వార్షికోత్సవ సేవలో కూకట్పల్లి ఎమ్మెల్యే

**ఓల్డ్ బోయిన్పల్లి, సికింద్రాబాద్ (మన ప్రజా అక్షరం )**

ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్లో సోమవారము రోజున కోయబస్తీ హస్మత్ పేట్లో గల శ్రీ చాముండేశ్వరి దేవి దేవాలయంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా చండీ హెూమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ గారు పూజలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ హరినాథ్ మక్కల నర్సింగ్ రావు మట్టి శ్రీనివాస్ అశోక్ విక్రమ్ కమల్ శేఖర్ గణేష్ రాములు నరసింహ చాముండేశ్వరి దేవాలయం కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రమోద సాహితి సంస్థ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం- కవి సమ్మేళనం:

**చిట్యాల, మార్చి 31**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):**

చిట్యాల పట్టణంలో ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, శివాలయ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో అర్చకులు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రమోద సాహితీ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల వాస్తవ్యులు, అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి విశ్రాంత న్యాయమూర్తి కుకుడాల లక్ష్మణ్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రమోద సాహితీ సంస్థ ఉగాది విశిష్ట పురస్కార గ్రహీతలు డాక్టర్ సాగర్ల సత్తయ్య, ప్రముఖ జర్నలిస్టు, కవి, రచయిత, కార్టూనిస్ట్, పాటి మోహన్ రెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్, కవి, మిరియాల ప్రకాష్, ప్రముఖ కవి సర్దార్ బహదూర్ సింగ్ లను ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ కవి సమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను శ్రోతలకు వినిపించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఒక కవిత కవిత్వం రాయడంలో సగం వరకు ఆలోచించడానికి సరిపోతుందని, ఒక కవి ప్రశంసల కోసం కవిత్వాలు రాయడని, తమ లక్ష్యాన్ని చేరుకునేలా కవితలు రాస్తారని అన్నారు. ఈ కవి సమ్మేళనంలో తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పాటి మోహన్ రెడ్డి రచించిన కవితలు, రచనలను, కార్టూన్స్ తన సొంత డబ్బులతో పుస్తక రూపంలో మీ ముందుకు తీసుకు వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో



కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ప్రమోద సాహితీ అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తాడూరు చంద్రం, ఉపాధ్యక్షులు సిలువేరు నరసింహ, అద్దెల లక్ష్మారెడ్డి, కోశాధికారి సిలివేరు కృష్ణ, గౌరవ సలహాదారులు కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, ప్రముఖులు పోకల దేవదాసు, సిలువేరు శేఖర్, పొన్నం లక్ష్మయ్య, జిట్ట మల్లేష్, బొడ్డు బాబురావు, గ్యార శేఖర్, గాదె ఎల్లేష్ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## కురుమూర్తి, మన్యంకొండ దేవాలయాలలో ఘనంగా

# పంచాంగ శ్రవణ వేడుకలు..

**దేవరకద్ర, మార్చి 31**

**(ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయాలైన శ్రీ కురుమూర్తి, మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో ఆదివారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగ పర్వదిన వేడుకల సందర్భంగా ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమూర్తి లో జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులపై పురోహితుల అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా పురోహితులు పంచాంగాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, దేవాలయం చైర్మన్, ఈవో, పాలకమండలి సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. -మన్యంకొండలో.. మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉగాది పండుగ పర్వదిన వేడుకలు సందర్భంగా దేవాలయంలో ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు పంచాంగాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య ఈవో శ్రీనివాసరాజు, పాలకమండల సభ్యులు, పర్యవేక్షకుడు



నిత్యానంద చారి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెడును వదిలి మంచిని పెంపొందించే విధంగా రచనలు చేయాలి:

**చిట్యాల , మార్చ్ 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

చెడును వదిలి మంచిని పెంపొందించే విధంగా కవుల రచనలు ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో రాణించి సమాజోద్ధరణకు కృషిచేసిన చిట్యాలకు చెందిన పలువురు కవులను, సామాజిక కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏ రంగంలో ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరు కూడా తమ ధైనందిన జీవితంలో సమాజ సేవకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా చిట్యాల జర్నలిస్టులు, కవులు పాటి మాధవరెడ్డి, మిర్యాల ప్రకాష్, లెక్చరర్ దాసరి శ్రీరాములు గెజిటెడ్ లెక్చరర్ ప్రవీణ్ రెడ్డి, సమాజ సేవకు గుర్తింపుగా డాక్టరేట్ పొందిన బొడ్డు బాబురావు లను శాలువా కప్పి జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొబ్బలి సుధాకర్ రెడ్డి, బూరుగు గోపి, ఐతరాజు యాదయ్య, గాదె ఎల్లేష్, షీల రాజయ్య, ఏళ్ల మారయ్య, సిలివేరు యాదయ్య, గోధుమగడ్డ వెంకటరెడ్డి, తిరుపతి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు..




# ప్రమాదాలకు నిలయంగా మారిన జీయం ఆఫీస్ టర్నింగ్ రోడ్డు

**:- గంగానగర్ నుండి రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి.**

**:- సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్**

**గోదావరిఖని మార్చి 31**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

గోదావరిఖని జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న భారీ వాహనాలు పడిపోతూ ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న హెచ్ కె ఆర్ కంపెనీ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు గానీ చీమకుట్టినట్లైనా లేకపోవడం గర్హనీయమని సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ ఆరోపించారు. ఆదివారం రాత్రి టర్నింగ్ వద్ద బూడిద ట్యాంకర్ పడిపోయి రాకపోకలకు అంతరాయం కలిగిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. స్థానిక గంగానగర్ నుండి రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వరకు అవసరం ఉన్నచోట ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఐ గత అనేక సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్య ప్రజా ప్రతినిధులతో పాటు మున్సిపల్ అధికారులు, హెచ్ కె ఆర్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు సోమవారం జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ప్రమాదానికి గురైన బూడిద ట్యాంకర్ ను అలాగే రోడ్డును సిపిఐ నాయకులు సందర్శించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ తో కలిసి కనకరాజ్ మాట్లాడుతూ బసంత్ నగర్ వద్ద టోల్ గేట్ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్న అధికారులు ప్రమాదాల



నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా గంగానగర్ నుండి రామగుండం వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలా నిర్మాణాన్ని చేపట్టాలని లేనియెడల టోల్ గేట్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టోల్ గేట్ వసూళ్లను నిలిపి వేసే వరకు పోరాడుదాం అని ఆయన హెచ్చరించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య జిల్లా కార్యవర్గ సభ్యురాలు మడికొండ ఓదమ్మ,నగర కార్యవర్గ సభ్యులు టి.రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

**గోదావరిఖని మార్చి 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

ఆదివారం స్థానిక ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది పచ్చడి, బక్ష్యాల (బూరెలు )పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మరియు వారి సతీమణి మనాలి ఠాగూర్ ముఖ్య అతిథులుగా హాజరై ఉగాది పచ్చడి ని, బక్ష్యాలను వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం దీటి బాలరాజు ఆత్మీయ సోదరులు కొంకటి పోషం జ్ఞాపకార్థం ప్రధాన చౌరస్తాలో చలివేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సర్వమానవ సమానత్వానికి ప్రతీక రంజాన్.

**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**దౌల్తాబాద్ మార్చి 31**

**(ప్రజా అక్షరం )**

సామరస్యానికి సహృద్భావానికి సర్వ మానవ సమానత్వానికి కరుణ దాతృత్వానికి ప్రతీక పవిత్ర రంజాన్ పండుగ అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ నివాసానికి వెళ్లి రంజాన్ పర్వదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటి అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని వారు పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య



పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ రంజాన్ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదిన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. అలాగే మహమ్మద్ సుల్తాన ఉమర్ దంపతులు ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఇలాంటి సామాజిక సేవలు ఆ అల్లా హ్ దయవల్ల మరిన్ని చేయాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం సుల్తాన ఉమర్ దంపతులు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, నర్ర రాజేందర్, అఫ్జలుద్దీన్, నందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి యువ హీరో రోషన్ని అభినందించిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 31 (ప్రజా అక్షరం ):**

ప్రముఖ హీరో నాని నిర్మించిన కోర్టు సినిమా ద్వారా హీరోగా అరంగ్రేటం చేసిన భద్రాచలం నివాసి రషీద్ తనయుడు హీరో రోషన్ ని టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ అభినందించారు. చలనచిత్ర రంగంలో వడివడిగా అడుగులేస్తూ అనేక చిత్రాల్లో నటించి తాజాగా నటించిన అతి చిన్న బడ్జెట్ చిత్రాన్ని హిట్ గా మార్చి అందరి మన్ననలను అందుకున్న భద్రాచలానికి చెందిన రోషన్ ని హైదరాబాద్ లోని తన ఆఫీసుకి ఆహ్వానించిన బుడగం యువ హీరోని ఘనంగా సత్కరించారు. రోషన్ ఎదుగుదలకి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు భద్రాచలం ప్రముఖుల అండదండలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది. ఇందుకు కారణం భద్రాచలం పట్టణంలోని ప్రముఖ కాంట్రాక్టర్ హలీంఖాన్ వద్ద రోషన్ తండ్రి రషీద్ ఒక సాధారణ అకౌంటెంటుగా పని చేస్తూ తన కుమారుడిలోని టాలెంట్ ని అతి చిన్న వయసులోనే గుర్తించి, భద్రాచలం టౌన్ లోని రాజేష్ తమ్మళ్ల డ్యాన్స్ మాస్టర్ వద్ద 4 సంవత్సరాల వయస్సు నుండే డాన్స్ లో మెలుకవలు నేర్పించారు. రోషన్ ని ఉన్నత స్థానంలో చూడాలనే ఆశయంతో రషీద్ ఎంతో కష్టపడ్డాడు. కళాకారులకు ఆప్తుడు బుడగం శ్రీనివాస్ భద్రాచలం నివాసి రోషన్ హీరోగా తెరకెక్కిన కోర్టు సినిమా పెద్ద హిట్ సాధించడంతో బుడగం శ్రీనివాస్ హైదరాబాదులో ఉన్న తన కార్యాలయానికి ఆహ్వానించి భద్రాచలం వాసులు ఇటువంటి సక్సెస్ సాధించటం గర్వకారణమని అభినందించి కేక్ కట్ చేసి హీరో రోషన్ని తండ్రి రషీద్ ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బుడగం శ్రీనివాస్ గతంలోనే తనకు కళారంగం పట్ల ఉన్న మక్కువతో కళాకారులను



ప్రోత్సహించాలనే తపనతో ప్రస్తుతం టీవీ చలనచిత్ర రంగంలో టాప్ పొజిషన్లో యాంకర్ గా ఉన్న సుమని క్యారెక్టర్ ఆర్టిస్టు మరియు హాస్యనటుడు శ్రీనివాసరెడ్డిని ప్రొడ్యూసరుగా సంకెళ్లు అనే టీవీ సీరియల్ ద్వారా ఇంట్రడ్యూస్ చేసిన వ్యక్తిగా అందరికీ సుపరిచితుడే.

# నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించిన సింగరేణి సీ ఎండీ ఎన్.బలరాం నాయక్





**గోదావరిఖని మార్చి 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని సోమవారము సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఐఆర్ఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు.సిఎంఓ పి.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మరియు విశిష్ట అతిధులుగా డైరక్టర్ (ఈఅండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పిఅండ్ పి) పా కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్. వి. సూర్య నారాయణ, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మరియు కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్. వెంకటా చారి హాజరైనారు.ఈ సందర్భంగా డైరక్టర్ సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా 3.46 కోట్ల వ్యయం తో అత్యదునికముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని తెలిపారు. వైద్య రంగం లో నర్సుల పాత్ర చాలా గొప్ప అని పేషెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎంతో అంకిత భావముతో సేవ చేస్తారని అలాంటి అలాంటి కోర్సును సింగరేణి నర్సింగ్ కళాశాల నందు విజయవంతముగా 1960 సంవత్సరము నుండి నిర్వహించు కుంటున్నామని మన నర్సింగ్ కళాశాల లో విధ్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణి సంస్థలో, 200 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రులలో, 153 మంది విదేశాలలో,ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, 21 మంది పరీక్షలు వ్రాసి ఫలితాల గురించి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సి నర్సింగ్ కోర్సు ను కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని,సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే మన లక్ష్యం అని తెలిపారు. సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని,అదే విధముగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులవలే సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు, నర్సులు మరియు ఉద్యోగులు మరింత ధ్రుడనిశ్చయం తో పని చేయాలని తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మన దగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అందించగలమని తెలిపారు. త్వరలో మెయిన్ హాస్పిటల్ నందు సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ను ప్రారంభించు కోబోతున్నామని, మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లను కూడా విజయ వంతముగా నిర్వహిం చుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్,ఐఆర్ఎస్, డైరక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి అండ్ పి) అండ్ పా కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం(ఏఐటియూసి)

బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి,ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మరియు కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి డైరక్టర్ (పిఅండ్ పి) అండ్ పా కే. వెంకటేశ్వర్లు, సిఎంఓ పి.సుజాత, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ,

జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు, జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏసిఎంఓ,ఎం.ఉష, ఏజిఎం(ఈ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డివై.సిఎంఓ,జి.సునీల, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డాక్టర్ మాలతి,నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి, నర్సింగ్ కాలేజీ సిబ్బంది రేణుక, ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విధ్యార్థులు,పూర్వ విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మతాల సారాంశం ఒక్కటే..!

**మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

**మక్తల్ లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు**

**ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**మక్తల్ , మార్చి 31 ( ప్రజా అక్షరం ప్రతినిధి )**

ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పట్టణంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ముస్లింలు 30 రోజుల ఉపవాస దీక్షలు విరమించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీనికి ఈ ప్రాంతంలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తోపాటు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు గడ్డంపల్లి హన్మంతు, చంద్రకాంత్ గౌడ్ ,మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ ,బిజెపి నాయకులు కర్ని స్వామి, బాల్చేడ్ మల్లికార్జున్ ,బి.రాజశేఖర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు ముస్లిం సోదరులను ఈద్గా వద్ద ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని అన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ ఏడాది మతసామరస్యానికి ప్రతీకగా ఒక రోజు ముందు ఉగాది పండుగ ఒకరోజు తర్వాత రంజాన్ పండుగ వరుసగా రావడం సంతోషదాయకమని అన్నారు. రెండు రోజులు వరుసగా హిందూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో రెండు పండుగలను ప్రశాంత వాతావరణంలో అన్నదమ్ముల వలె జరుపుకున్నారని అన్నారు . మతసామరస్యానికి సోదర భావానికి మక్తల్ ప్రాంతం పెట్టింది పేరని ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించడం జరుగుతుందన్నారు .ఇదే విధంగా కొనసాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.

## ఘనంగా రంజాన్ ప్రార్థనలు........

మక్తల్ పట్టణంలోని ఈద్గా వద్ద సోమవారం పెద్ద ఎత్తున ఈదుల్ ఫితర్ నమాజ్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మత పెద్దలు అనేక విషయాలను ముస్లిం సోదరులకు బోధించారు. ఉపవాసాలు, దానధర్మాలు, ప్రత్యేక నమాజ్‌లు, ఆరాధనలతో రంజాన్ మాసం ముగిసిందనీ తనపట్ల భక్తిని, నమ్మకాన్ని మరింత పటిష్టపరచుకొనే అవకాశాన్ని విశ్వాసులకు అల్లాహ్ అనుగ్రహించాడన్నారు. దీనికి కొనసాగింపుగా... రంజాన్ మాస ఉపవాసాలను పూర్తి చేసిన తరువాత... తదుపరి మాసమైన షవ్వాల్‌లో ఆరు రోజులు ఉపవాసాలు చేసే సంప్రదాయం ఉంది. సాధారణంగా.. . 'ఈద్-ఉల్-ఫితర్' జరుపుకొన్నాక... రెండో రోజు నుంచి ఈ ఉపవాసాలను పాటిస్తారనీ ఎవరైతే రంజాన్ ఉపవాసాలు చేసి, ఆ తరువాత షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసాలు



ఉంటారో... వారు ఏడాదంతా ఉపవాసాలు చేసినట్టేనని దైవ ప్రవక్త మహమ్మద్ తెలిపారనీ మత పెద్దలు సూచించారు. రంజాన్ ఉపవాసాలను,

షవ్వాల్ ఉపవాసాలను పాటించిన వారు తల్లి గర్భంలోంచి అప్పుడే పుట్టినంత పవిత్రులవుతారని, వారు ఎప్పుడూ ఉపవాసాలు పాటిస్తున్నవారిగా పరిగణన పొందుతారని హదీస్ గ్రంథం చెబుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, కట్ట సురేష్ కుమార్, కావాలి తాయప్ప, రవికుమార్, ఎండి. ఫయాజ్, రహీం పటేల్ ,సాలంబిన్ ఉమర్ బస్రవి ,బి.శంషోద్దీన్,కావలి ఆంజనేయులు, గోవర్ధన్ ,చెన్నయ్య గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి ,చిన్న హన్మంతు,పసుల విష్ణువర్ధన్ రెడ్డి, సాగర్ ,అన్వర్ హుస్సేన్, మనన్ ,మహిమూద్,అశోక్ గౌడ్,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు:

**చిట్యాల మార్చ్ 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డు మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె ఇబ్రహీం ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకలకు మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ రెమడాల మధు , మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో చుంకు శ్రీనివాస్ ఘన విజయం

**మల్కాజిగిరి మార్చి 31 ప్రజా అక్షరం న్యూస్**

సోమవారం జరిగిన లక్ష్మి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రెసిడెంట్ విభాగంలో చుంకు శ్రీనివాస్ 23 ఓట్ల మెజారిటీ తో ప్రత్యర్థి బి. ప్రతాప్ రెడ్డి పై ఘనవిజయం సాధించారు. చుంకు శ్రీనివాస్ వరుసగా రెండోసారి ప్రెసిడెంట్ గా గెలవడం మరియు అంతకుముందు లక్ష్మీ నగర్ కాలనీ కీ జనరల్ సెక్రెటరీగా 12 సంవత్సరాలుగా సేవలందించారు. వీరి ప్యానెల్ అందరూ అనగా జనరల్ సెక్రెటరీ మరియు ట్రెజరరీ కూడా తమ సమీప ప్రత్యర్థిలపై విజయకేతనం ఎగురవేశారు.ఈ సందర్భంలో చుంకు శ్రీనివాస్ మాట్లాడుతూ మరొకసారి తనను ప్రెసిడెంట్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇప్పటి వరకు తను చేసిన సేవన్ని గుర్తించి విజయనందించిన ప్రజలకు ఇంకా ఇప్పటి వరకు చేసిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పడం జరిగింది. కొత్త కమిటీ:- ప్రెసిడెంట్ : చుంకు శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ :- బి. నరసింగ్ రావు ట్రెజరర్ :- హెచ్. సతీష్ కొత్త కమిటీకి కాలనీ సభ్యులు, ఇతర కాలనీ మెంబర్లు అందరు ప్రత్యేకంగా వచ్చి మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది.



# ముస్లిం సోదరులకు టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శుభాకాంక్షలు..

**దేవరకద్ర మార్చి 31 (ప్రజా అక్షరం న్యూస్)**

దేవరకద్రలో సోమవారం జరిగిన రంజాన్ పండుగ పర్వదిన వేడుకలకు టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్త అరవింద్ కుమార్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన అరవింద్ కుమార్ రెడ్డికి ముస్లిం సోదరులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవస్థానంలో నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జి పూజలు..

**దేవరకద్ర, మార్చి 31 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో సోమవారం జరిగిన శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో బిజెపి పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన కొండ ప్రశాంత్ రెడ్డికి పురోహితులు ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని ఆయా దేవతామూర్తులకు కొండ ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర పట్టణ ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు, పాలకమండలి సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు..

**దేవరకద్ర, మార్చి 31 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో ఆదివారం రాత్రి ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇచ్చారు. ఈ సందర్భంగా కౌకుంట్లలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తుమ్మల శేఖర్ రెడ్డి ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కోయిల్ సాగర్ లో హైదరాబాద్ కు చెందిన ఆమెర్ ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సోదర భావాన్ని తట్టి లేపిన రంజాన్..

**దేవరకద్ర, మార్చి 31**

**(ప్రజా ఆక్షరం న్యూస్)**



రంజాన్ పండుగ సోదర భావాన్ని తట్టి లేపింది. రంజాన్ పవిత్ర మాసం పూర్తి కావడంతో సోమవారం రంజాన్ పండుగ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు కుల,మతాల కు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రార్థన స్థలాలైన ఈద్గాల వద్దకు వచ్చి ముస్లిం సోదరులకు పండుగ శు భాకాంక్షలు తెలిపారు. చిన్న, పెద్ద తారతమ్మ బేధం లేకుండా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని ఈ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముస్లిం సోదరులు ఇచ్చిన పండుగ విందుల్లో కూడా ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఐకమత్యాన్ని చాటారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసిన ట్రస్మా నాయకుడు

**వలిగొండ మార్చ్ 31 ప్రజా అక్షరం ప్రతినిధి**

భువనగిరి పట్టణంలో రంజాన్ పర్వదినంసందర్భముగా సోమవారం తన చిన్ననాటి మిత్రుడు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఖదీర్ కు ట్రస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసపు ఉపవాస దీక్షలకు, ప్రార్ధనలకు చివరి అంకమైన "ఈద్– ఉల్– ఫితర్ " సోదరభావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని నింపాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మచ్చ కృష్ణ, గౌడ్ ,బీసీ వెల్ఫేర్ సునీల్ కుమార్, సాహిద్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు.

**దౌల్తాబాద్ మార్చి 31(ప్రజా అక్షరం )**

మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ (ఈద్–ఉల్–ఫితర్) పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ప్రతి ఏడాది రంజాన్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. అందులో భాగంగానే ఈ పండుగను ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మజీద్ నుండి నూతన వస్త్రాలు ధరించి ముస్లిం సోదరులు కాలినడకన ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం తమ యోగక్షేమాల కోసం ఆ దేవుడ్ని వేడుకున్నారు. అలాగే ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఇండ్ల వద్దకు వచ్చి తీపి వంటకాలు ఆరగించి ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగ వేడుకలను జరుపుకున్నారు.



# ఇందూర్ మల్లికార్జున దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

### రామయ్య కళ్యానానికి నిజామాబాద్ నలుదిశల నుండి తలంబ్రాలు

### తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టిన రామకోటి రామరాజు

**గజ్వేల్ మార్చి 31(ప్రజా అక్షరం ):-**



గజ్వేల్ లోని రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు పిలుపు మేరకు భద్రాచల సీతారాముల కల్యానానికి నిజామాబాద్ జిల్లా నలు మూలల నుండి వందలాది భక్తులు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని గోటితో వడ్లను ఒలిచి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు అందజేస్తున్నారు. అందులో భాగంగా ఇందూర్ లోని మల్లికార్జున దేవాలయంలో సోమవారం నాడు భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. గోటి తలంబ్రాల్లో పాల్గొనడం ఇది రెండోసారి అని సంతోశాన్ని వ్యక్తం చేశారు. మేము వెళ్ళలేకున్నా మేము ఒలిచిన తలంబ్రాలు రామయ్య కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యమో అని భక్తులు ఆనందాన్ని తెలియజేశారు.

# నగరం సుందరీకరణకు భాగస్వాములు కండి

### :- పారిశ్రామిక సంస్థలను కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని మార్చి 31**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రామగుండంను సుందర నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని శాసన సభ్యులు ఎం ఎస్,రాజ్ ఠాకూర్ పారిశ్రామిక సంస్థలను సింగరేణి, ఎన్ టి పి సి,ఆర్ ఎఫ్ సి ఎల్, మున్సిపల్ అధికారులను కోరారు.నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ తో కలిసి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సమీక్షించారు .అభివృద్ధి పనులకు నిధుల కొరత రాకుండా తాను చూసుకుంటటానని అధికారులు పనుల్లో వేగం పెంచాలని అన్నారు.వేసవి కాలంలో కాలనీలలో నీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. రామగుండం నగరంలో పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , రోడ్లు నిర్మించడానికి డి పి ఆర్ తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రామగుండం పట్టణంలో రూ 200 కోట్ల అంచనా వ్యయంతో 27 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఫ్లై ఓవర్,డబల్ రోడ్డు తో ఆ ప్రాంతం త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు కూడా త్వరలో పూర్తి కానున్న%శీ%దున ఇరువైపులా లాండ్ స్కేపి%శీ%గ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు.నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,2ఎ మోరీ,5 ఇంక్ లైన్ మోరీ లను కలుపుతూ రోడ్డు నిర్మించాలని అన్నారు.ఈ రెండు వంతెనల వద్ద వర్షా కాలంలో నీళ్ళు నిలవకుండా చర్యలు చేపట్టాలని,అవసరమైన అన్ని చోట్ల వీధి దీపాలు



ఏర్పాటు చేయాలని అన్నారు. శ్రీ రామ నవమి పురస్కరించుకొని కోదండ రామాలయం లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.టి యు ఎఫ్ ఐ డి సి,15 వ ఆర్థిక సంఘం నిధులు,అమృత్ తదితర పథకాలతో ప్రతిపాదించిన పనుల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి,సింగరేణి ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , ఆర్ ఎఫ్ సి ఎల్ డి జి ఎం రమేష్ ఠాకూర్, సీనియర్ మేనేజర్ వెంకట రెడ్డి, సింగరేణి ఎస్ ఇ ( సివిల్) వర ప్రసాద్, సీనియర్ ఇ ఓ లలిత, సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి,ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సూర్య నారాయణ,నగర పాలక సంస్థ ఇ ఇ రామన్,వివిధ విభాగాల అధికారులు తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్,ముస్తాఫా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య,పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# మేమెంతో మాకంతా.. బీసీల పోరు గర్జన...!

### ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఛలో ఢిల్లీ బీసీల పోరు గర్జన...!!

### జనగామ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్...!!!

**జనగామ, మార్చి31**

**(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

దేశ వ్యాప్తంగ కులగణన చేపట్టాలని, మేమెంతో... మాకంతా అంటూ... తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లను 42.72 శాతంకు పెంచుతూ... అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశాలలోనే ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని... బిసి సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ఛలో ఢిల్లీ... బీసీల పోరు గర్జనకు... భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దూడల సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ... రిజర్వేషన్లు ఎవరిచ్చే బిచ్చం కాదని... ఇది బీసీల సామాజిక హక్కున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి పది సంవత్స రాలకు జరిగే జాతి గణనలో బిసి కులగణన కూడ చేపట్టాలన్నారు. ఈ సంవత్సరంలో ఎన్డీఎ ప్రభుత్వం జనగణన చేపట్ట నున్నందున ఇందులో బిసి కులాల గణన జరిపి తీరాల్సిందేనని కుల గణన చేస్తామని బిజెపి పార్టీ పార్లమెంటు బయట, లోపల స్పష్టంగా హామి ఇచ్చింది కాని ఇచ్చిన హామిని విస్మరించి ఇప్పుడు బిసి కుల గణన చేస్తే దేశ సమగ్రత దెబ్బ తింటది అంటు కొత్త రాగం ఎత్తుకుందని విమర్శించారు. ఎస్సి, ఎస్టీలకు, మహిళలకు, వివిధ మతాల వారికి కుల గణన చేస్తే దేశ సమగ్రత దెబ్బ తినదా..? కేవలం బీసీలకు చేస్తేనే దెబ్బతింటుందా? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. బీసీల కులగణన చేయాలని పార్లమెంటు లో ప్రాతినిధ్యం ఉన్న ఎన్డీఎలో భాగస్వామ్యం ఉన్న పార్టీలతో సహా అందరు మద్దతు ఇచ్చారని, ఒక్క బిజెపి పార్టీ మాత్రమే బిసి కులగణనను వ్యతిరేకిస్తు ఏకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు. బిసి కులాల లెక్కలు తేల్చి బీసీల వాట బీసీలకు ఇస్తే దేశం ఇంక పటిష్టంగా ఉంటుందని, 60 శాతం ఉన్న బీసీల అభివృద్ధి



దేశాభివృద్ధిగా చూడాలని, బిసి రిజర్వేషన్ల పై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి అమ్మ పెట్టదు అడుక్కో నివ్వదు అన్నట్టు ఉన్నదన్నారు. కేంద్రం బీసీల లెక్కలు తీయదు, రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలపదు తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేసిన పోరాటం మూలంగ కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, బిసి సంక్షేమ సంఘం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జీ గంటి ఉపేందర్ యాదవ్, సట్ల వెంకట రమణ గౌడ్, ఓబీసీ జనగామ జిల్లా కార్యదర్శి ఈదుల ఉప్పలయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంఘం అధ్యక్షుడు ఎదునూరి రవీందర్, మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ నాయకులు దేవులపల్లి నారాయణ, కర్రె రాజు, తాళ్లపల్లి శివ, జూపల్లి మల్లేశం, గుజ్జుల మధు, చిక్కుడు వెంకటేశం, ములుగూరి అశోక్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, పి.జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దామోదర మాపై దయ చూపవా....

### డయాలసిస్ రోగుల వేడుకోలు

### రెండు నెలలు దాటిన అందుబాటులోకి రాని డయాలసిస్ సేవలు

**నారాయణపేట , మార్చి 31**

**( ప్రజా అక్షరం ప్రతినిధి )**

నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలో అట్టహాసంగి ప్రారంభించిన డయాలసిస్ సెంటర్ సేవలు అందుబాటులోకి రాకపోవడంతో డయాలసిస్ రోగులు పడుతున్న బాధలు వర్ణాణాతీతమని చెప్పవచ్చు. రెండు నెలల క్రితం జనవరి 22న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు.అదే సమయంలో 150 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కూడా మంత్రి శంకుస్థాపన చేశారు.రెండు నెలలుగా డయాలసిస్ సేవలు అందుబాటులోకి రాకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. మంత్రి డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా 20 రోజుల్లోగా అధునాతన యంత్రాలతో డయాలసిస్ సేవలు అందుబాటులోకి వస్తాయని స్థానికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. దీంతో డయాలసిస్ రోగులు ఎంతో సంబరపడ్డారు .సుదూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకుని వచ్చే బాధలు తమకు తగ్గుతాయని భావించిన డయాలసిస్ రోగులకు రెండు నెలలు దాటిన సేవలు అందుబాటులోకి రాకపోవడంతో తమకు అవే ఇబ్బందుకు తప్పడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మక్తల్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 150 మందికి పైగా డయాలసిస్ పేషెంట్లు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. పెద్ద ఎత్తున డయాలసిస్ పేషెంట్లు ఉండటంవల్ల స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చోరవ తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్యారోగ్య శాఖ మంత్రితో మాట్లాడి మక్తల్ కు డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేయించారు. ఎంత స్పీడుగా డయాలసిస్ సెంటర్ మంజూరు చేయించారో అదే స్పీడ్ తో డయాలసిస్ సెంటర్ ను కూడా ప్రారంభించి ప్రజల మన్ననలు పొందారు .అయితే 20 రోజుల్లోగా సేవలు ప్రారంభిస్తామని ప్రకటించినప్పటికీ 2 నెలలు దాటిన సేవలు అందుబాటులోకి రాకపోవడంతో డయాలసిస్ పేషంట్ల ఇబ్బందులు ఇప్పటికీ తప్పడం లేదు. నారాయణపేట లేదా మహబూబ్ నగర్ వెళ్లి వారంలో రెండుసార్లు డయాలసిస్ చేయించుకుని రావడానికి తాము పడుతున్న ఇబ్బందులు అంతా కాదని పలువురు డయాలసిస్ రోగులు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తమపై దయచూపి వెంటనే మక్తల్ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి తెచ్చి తమ బాధలు తప్పించాలని డయాలసిస్ పేషెంట్లు వేడుకుంటున్నారు .డయాలసిస్ పేషెంట్లతో పాటు వారి కుటుంబ సభ్యులు నియోజకవర్గ ప్రజల సైతం తక్షణం మక్తల్ లో దయాలసిస్ సెంటర్ సేవలను అందుబాటులోకి తెచ్చి పేషంట్ల ఇబ్బందులను తొలగించి అందరికీ తక్షణ సేవలు అందించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# లైన్స్ క్లబ్ సేవకుడు, పాత్రికేయ మిత్రుడు అంబాదాసు పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్

**నారాయణపేట, మార్చి 31**

**(ప్రజా అక్షరం ప్రతినిధి )**

మక్తల్ లయన్స్ క్లబ్ లో నిస్వార్థ సేవకుడిగా పని చేస్తూ పాత్రికేయ వృత్తిలో ఉంటున్న బోడికే అంబాదా సు సోమవారం మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నర్సింగరావు పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం అంబదాస్కు బైపాస్ సర్జరీ కావడంతోటి వారి ఆరోగ్యా విషయాలు తెలుసుకునటకై అంబదాస్ ఇంటికి వెళ్లి ఆయన పరామర్శిస్తూ మనోధైర్యాన్ని నింపాడు నరసింహ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అంటేనే సేవాభావంతో ముందుండి పని చేసే ఒక స్వచ్ఛంద సంస్థ. అట్టి సంస్థలో అధ్యక్షునిగా కార్యదర్శిగా వివిధ పోస్టుల విధులు నిర్వహిస్తూ ఒక సేవకునిగా ఎంతో చురుకుదనంతో పనిచేసిన అంబాదాసు కు బైపాస్ సర్జరీ కావడం చాలా దురదృష్టకరమని నరసింహ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ అంబదాస్ ఆరోగ్యం త్వరలోనే కుదుటపడాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు నరసింహుడు చెప్పారు. అంబాదాసును పరామర్శించిన వారిలో స్థానిక నాయకులు జుట్ల శంకర్, బండారి ఆనంద్, అశోక్ గౌడ్, బండారి రవి, బండారి మల్లేష్ లు ఉన్నారు.



## ప్లాస్టిక్ వాడటం వల్ల అనర్థాలు...

నీటి పొదుపు వల్ల కలిగే లాభాలను వివరించిన ఎస్సార్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

రాజాపేట,మార్చి 31 (ప్రజా అక్షరం):-

ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్ధాలను నీటి పొదుపు వల్ల కలిగే ప్రయోజనాలను ఆలేరు ఎస్సార్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు వివరించారు.ఎస్. ఆర్. జూనియర్ కళాశాల ఆలేరు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం ఆరవ రోజు సోమవారం రఘునాథపురంలోని 100 కుటుంబాల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్ధాలు, నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్న వాళ్ళందరూ అప్లై చేసుకోవాలని, చదువు మధ్యలో ఆపకుండా కొనసాగించాలని తెలియజేస్తూ, ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల సంఖ్య, చేస్తున్న వృత్తి, చదువు ఇట్లాంటి వివరాలని సేకరించారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్స్, ప్రోగ్రాం ఆఫీసర్ సింగం అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ కమటం రమేష్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల వల్ల రఘునాథపురం గ్రామానికి ప్రజలకు ఎంతో అవగాహన మేలు కలుగుతుందని ప్రజల కృతజ్ఞతలు చెప్పారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ సహజం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట, మార్చి 31( ప్రజా అక్షరం ప్రతినిధి )

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే అంటూ అన్నారు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. సోమవారంద మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ లో సీనియర్ హెడ్ మెసెంజర్ గా విధులు నిర్వర్తిస్తు వాకిటి కిష్టప్ప (బ్యాంకు కిష్టప్ప) పదవీవిరమణ సంధర్భంగా కిష్టప్ప దంపతులను శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి, బి కే ఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డిలు. అనంతరం ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి మాట్లాడుతూ బ్యాంకు కిష్టప్ప బ్యాంకు కు అందించిన సేవలు అభినందనీయమనీ, బ్యాంకులో పనిచేసే ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ అధికారులు,ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## హిందూ ముస్లింల సమైక్యతకు రంజాన్ పండుగ మరింత దోహదం

రాజపేట,మార్చి 31(ప్రజా అక్షరం):-

హిందూ ముస్లింల సమైక్యతకు రంజాన్ పండుగ మరింత దోహదపడుతుందని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు తెలిపారు. రాజాపేట మండలంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలను విరమించి రంజాన్ పండుగ రోజు వేకువ జామున కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు సామూహికంగా జరుపుకొని పేదలకు వస్తువులు, నగదు, బట్టలను దానం చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆలింగణం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఎంపీడీవో కే నాగవేణి, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఇతర నాయకులు ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఓబిసి అధ్యక్షులు బొంత సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమగాని బాలు, పోలీసులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.





## ఘనంగా విశ్వావసు నామ ఉగాది వేడుకలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

పంచాంగ శ్రవణాలు..పాల్గొన్న భక్తులు..

నారాయణపేట, మార్చి 31 (ప్రజా అక్షరం ప్రతినిధి)

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పాతర్ చేడు,రాజు పల్లి,రాయికోడు, సిపూర్,కల్వాల్,యాంకి,పెద్ద కడుమూర్,నాగిరెడ్డిపల్లి, లంకాల,రాంపూర్,ఉందే కోడ్ తదితర గ్రామాల్లో ఉగాది పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని వేద పండితులు పంచాం గం పఠించి,రాశుల ఫలితాలు వివరించారు.మండలం తోపాటు రాంపూర్,పెద్ద కడుమూరు,లంకాల,ఉందే కోడు తదితర దేవాలయాల్లో పంచాంగ శ్రవణాన్ని పఠించారు.ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.దేవాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు,అభిషేకాలు,సహస్రనా మార్చన,హెూమాల వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.



## ఈత కొట్టడానికి వెళ్లిన వ్యక్తి మృతి...

ప్రజా అక్షరం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి మార్చ్ 31,

మర్కుక్ మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఉన్న కెనాల్లో తోటి స్నేహితులు,బంధువులతో కలసి ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపారు.వారు మాట్లాడుతూ మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని అన్నారు.ఈ ప్రమాదానికి సంబంధించి ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన గిరిపల్లి నరేష్ (32) అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలసి శనివారం ఉదయం మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చారు.శనివారం సాయంత్రం మూడు గంటల సమయంలో నరేష్ కొండపోచమ్మ జలాశయం నుంచి ఆలేరు నియోజకవర్గానికి కాలువ ద్వారా వెళుతున్న గోదావరి నీటిలో ఈత కొట్టేందుకు బంధువులతో, గ్రామస్తులతో కలిసి వెళ్లాడు.కాగా చాలాసేపు నీటిలో ఈత కొడుతూ ఉల్లాసంగా గడిపాడని,ఎక్కువ సమయం నీటిలోనే గడపడం వల్ల ఊపిరాడక మృతి చెందాడని తెలియజేశారు.విషయం తెలుసుకున్న తోటి బంధువులు వెతికేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం దక్కక పోగా,అప్పటికే నరేష్ నీటిలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మర్కుక్ ఎస్ఐ దామోదర్ సిబ్బందితో వెళ్లి మృతి చెందిన నరేష్ మృతదేహాన్ని నీటిలోంచి బయటకు తీశారు.మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.మృతుని భార్య ప్రియాంక,భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు.



## తల్లిని తిట్టాడని తండ్రిని చంపిన తనయుడు

-రంజాన్ వేల ముస్లిం కుటుంబంలో విషాదం

ప్రజా అక్షరం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి మార్చి 31,

తల్లిని తిట్టాడని క్షణికావేశంలో తండ్రి నీ కొడుకు చంపిన ఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మహమ్మద్ షాబుద్దీన్ అతని భార్య రజియా బేగం, కొడుకు షాకీర్లకు మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉంటాయి.శనివారం అర్ధరాత్రి కూడా చిన్నపాటి గొడవ కాగా షాబుద్దీన్ భార్య రజియాను అసభ్య పదజాలంతో దూషించాడు. ఆ మాటలకు కోపం తెచ్చుకున్న కొడుకు షాకీర్ ఇంట్లోని ప్రెషర్ కుక్కర్ మూతతో షాబుద్దీన్ తలపై భాదాడు. ఆ దెబ్బకు కింద పడిపోయిన షాబుద్దీన్ మెడకు తాడు బిగించి చంపేశారు. రాత్రి రెండు గంటల ప్రాంతంలో షాకీర్ సోదరి సఫియా కు ఫోన్ చేసి తండ్రి షాబుద్దీన్ పిడుసు వచ్చి పడిపోయాడని సమాచారం ఇచ్చాడు. సమాచారం తెలుసుకున్న సఫియా, మహబూబ్ పాషా ఇంటికి చేరుకొని షాబుద్దీన్ ను పరిశీలించారు. అప్పటికే షాబుద్దీన్ చనిపోయి ఉండగా జరిగిన విషయాన్ని రఫియా షాకీర్లు వెల్లడించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారించగా రఫియా షాకీర్ తండ్రి షాబుద్దీన్ ను ప్రెషర్ కుక్కర్ మూతతో కొట్టి చంపినట్లు ఒప్పుకున్నారు. ఈ విషయమై షాబుద్దీన్ సోదరుడు షాదుల్లా పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్.వి.ఆర్ మదర్ అండ్ చైల్డ్ ఆస్పత్రిలో పసికందు మృతి

-వైద్యుల నిర్లక్ష్యంతో పాప మృతి చెందిందని బంధువుల ఆరోపణ

ప్రజా అక్షరం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి మార్చి 31,




గజ్వేల్ పట్టణంలో గల ఆర్ వి ఆర్ చిన్నపిల్లల హాస్పిటల్ లో రాయపోలుకు చెందిన ఉమారాణి,శ్రీకాంత్ ల నాలుగు నెలల పాపను ఏడు రోజులు చేరిక చేసుకొని డిశ్చార్జ్ చేశారు.ఇంటికి వెళ్లే వరకు పాప ఉలుకు పలుకు లేకుండా చనిపోయిందని బంధువులు హాస్పిటల్ ముందు ఆందోళన చేశారు.పాప మృతికి ఆసుపత్రి యాజమాన్యం కారణమని ఆరోపిస్తూ ఆసుపత్రి సామాగ్రిని ధ్వంసం చేసిన కుటుంబీకులు సంఘటన స్థలానికి చేరుకున్న గజ్వేల్ డివిజన్ పోలీసులు ఈ ఘటనతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోవడంతో పాప మృతదేహంతో బంధువులు ఆందోళన చేపట్టారు.ఆస్పత్రి యాజమాన్యం స్పందించకపోవడంతో రాయపోలు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆసుపత్రి ముందు పాపా శవం తో ఆందోళన కొనసాగించారు.



## ప్రజల సమస్యల పైన అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది

తుర్కపల్లి మార్చ్ 31 ప్రజా అక్షరం న్యూస్

కార్మిక, కర్షక, విద్యార్థి, ఉద్యోగ, నిరుద్యోగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఐ కౌన్సిల్ సమావేశాన్ని భూమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ రుణమాఫీ చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం ఇవ్వాలని, పాడి రైతులకు పెండింగ్ ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, గుంటుపల్లి సత్తయ్య ,వల్లపు భగవాన్, దాసరి బాలయ్య, గుగులోతు పకీర నాయక్ ,సక్కు నాయక్, ఆకుల బాలకృష్ణ, కసర బోయిన బక్కయ్య పాల్గొన్నారు



## ముస్లింల అత్యంత పవిత్రమైన పండగ రంజాన్ పండగ ఓల్డ్ బోయినపల్లి ఈద్గాలో

ఓల్డ్ బోయిన్పల్లి, సికింద్రాబాద్ (మన ప్రజా అక్షరం ప్రతినిధి )

ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ వల్లబ్ నగర్ ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింల మత పెద్దలు, ముస్లింలు భారిగా ప్రార్థన చేయడానికి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ గారు వచ్చి ముస్లిం సోదరులకు సోదరిమణులకు ఈద్ ముబారక్ మరియు శుభాకాంక్షలు తెలిపినారు నెలరోజుల పాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పర్వదినాన అల్లాను ప్రార్థిస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారు. అల్లా దయతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థించారు.













## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

తుర్కపల్లి మార్చ్ 31 ప్రజా అక్షరం న్యూస్

తుర్కపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, బురాన్, జహంగీర్ ,యూసుఫ్, యాకూబ్, ఖదీర్ ,ఖలీల్, నజీర్ ,సలీం, చాంద్ పాషా , ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి

తుర్కపల్లి మార్చ్ 31 ప్రజా అక్షరం న్యూస్

గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తూటి రామయ్య గ్రామంలోని ప్రధాన రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు తూటి జహంగీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు



# హైకోర్టు అడ్వకేట్ ట్రెజరర్ ను సన్మానించిన గ్రామస్తులు

**తుర్కపల్లి మార్చి 31 ప్రజా అక్షరం న్యూస్**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెద్దాకుల పాపయ్య హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ట్రెజరర్ గా ఎన్నికైన సందర్భంగా సోమవారం గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,జర్నలిస్ట్ పుట్ట ఆంజనేయులు, ఆకుల మహేష్, తిప్పారం నాగేష్, కూరెళ్ల నరేష్ ,బోయిని కుమార్ ,నాగపూర్ యాదగిరి ,పాల్గొన్నారు



# గ్రూప్1 సాధించిన ధరవత్ సభిత నాయక్ కు అభివందనాలు తెలియాజేసిన జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్

**తుర్కపల్లి మార్చ్ 31 ప్రజా అక్షరం న్యూస్**



లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ,దయాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని రామోజీ నాయక్ తండకు చెందిన టీచర్ రమేష్ నాయక్ గారి 2వ కోడలు, ధరావత్ సబితకు గ్రూప్ 1లో 303 ర్యాంకు సాధించడం జరిగింది, చక్రిపురం మధుర నగర్ కు చెందిన హరినాయక్, శాంతాల మూడో కూతురు ధరావత్ సబిత W బాణోత్ సంతోష్ కుమార్, తన తండ్రి కి 7 గురు కూతుళ్లు, ఒక్క కొడుకు, తన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కోసం చదువునే ఒక ఆయుధంగా ఇచ్చినటువంటి తల్లిదండ్రులకు, సహకరించిన అత్తమామలకు కృతజ్ఞతలు తెలియజేశారు, , పేదరికంలో పుట్టిన సబిత ఇంత విజయం సాధించడానికి గల కారణం, పట్టుదల, కృషి ఒక ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకున్నది కాబట్టి, ఈరోజు ఈ స్థాయిలో ర్యాంకు సాధించడం జరిగింది, సమాజంలోని ఆడబిడ్డలు సబిత ను ఆదర్శంగా తీసుకొని ప్రతి తండాలో,ప్రతి గ్రామాల్లో ఒక IAS మరియూ IPS గా విజయాలు సాధించాలని తెలియజేశారు, దానికి సవిదని ఆదర్శంగా తీసుకోవాలన్నారు చదువుకునే బలమైన కోరిక ఉంటే పేదరికం అడ్డురాదు, పేదోడి తాల రాత మార్చేది కేవలం విద్య ఒక్కటే, విద్య ఒకటే నిన్ను సమాజంలో గౌరవం ఇస్తుంది, అత్యున్నత స్థానాన్ని చేర్చుతుంది అని కొనియాడారు,

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు పర్వదిన వేడుకలు

**వలిగొండ మార్చ్ 31 ప్రజా అక్షరం ప్రతినిధి**

వలిగొండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మైనార్టీ సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ పబ్బు సురేందర్ గౌడ్ బిసి సెల్ మండల అధ్యక్షుడు బోళ్ల శ్రీనివాస్, హాజరై ముస్లిం సోదరులను అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ అధ్యక్షుడు ఎండి. అఖిల్ పాషా,ఎండి. సైదాని, సమ్మధ్, కాంగ్రెస్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.కుర్షిద్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్ బాబా, పట్టణ అధ్యక్షుడు ఎండి షర్ఫుద్దీన్ ,సందాని,అఫ్రోజ్ పాష, మక్బుధ్ ఖాన్,ఫక్రుద్దీన్, ఎండి మజీద్, ఆజం సర్కార్, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు. మండలంలో పర్వదిన వేడుకలను స్థానిక ఎస్సై యుగేంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్, జందార్ రమేష్, శంకర్ తదితర పోలీసులు పాల్గొన్నారు.








# మాజీ ఎమ్మెల్యే చందర్ ని పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ,మాజీ ఎమ్మెల్యేలు.

**గోదావరిఖని మార్చి 31 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

గత మూడు రోజులుగా అనారోగ్యానికి గురై మంచిర్యాల ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ని సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మంచిర్యాల మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు,మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ పరామర్శించారు.చందర్ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని వారు అకాక్షించారు.



# కురుమూర్తి దేవస్థానం వద్ద నాటక ప్రదర్శన..

**దేవరకద్ర, మార్చి 31 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండలం కురుముర్తి స్వామి దేవస్థానం వద్ద శనివారం రాత్రి ప్రదర్శించిన నాటకం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో దేవరకద్ర మండలం జిన్గరాల శ్రీ లక్ష్మీ వెంకట నరసింహ స్వామి కళానాట్యమండలి వారిచేత సప్తమాంకముల నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మయాసభ, శ్రీకృష్ణ కుచేల ఘట్టం,శయిన దృశ్యం, గయోపాఖ్యానం, సత్య హరిచంద్ర నుండి వారణాసి ఘట్టం నాటకాల్లోని కొన్ని సన్నివేశాలను సందర్భంగా కళాకారులు ప్రదర్శించారు. కళాకారులు ప్రదర్శించిన ఈ ప్రదర్శనలు చూపరులుగా ఎంతగానో ఆకర్షించాయి. పాత్రధారులు తమ తమ పాత్రలో లీనమై పాత్రలను పోషించారు. దేవస్థానం వద్ద నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులకు దేవస్థానం తరపున ఘనంగా సన్మానించినట్లు జీనుగరాలకు చెందిన శ్రీ లక్ష్మీ వెంకట నరసింహ స్వామి కళానాట్యమండలి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ తెలిపారు.



# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసుల దాడి అప్రాజస్వామికం

### యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

**రామన్నపేట మార్చి 31 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి వేలాన్ని ఆపాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దాడి అ ప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తెలిపారు. పరిపాలన నడపడానికి డబ్బులు సరిపోవడం లేదని విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీల భూములను వేలం వేయడం హేయమైన చర్య అని దీన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. వందలాది బుడోజర్లతో పచ్చని అడవిని నాశనంచేసి కార్పొరేట్లకు కట్టబెడితే విద్యార్థులు ఊరుకోరని అన్నారు. ఓవైపు తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమ కేంద్రమైన ఉస్మానియా విశ్వ విద్యాలయంలో విద్యార్థుల నిరసన కార్యక్రమాలకు అనుమతించకుండా మరోవైపు సెంట్రల్ యూనివర్సిటీలో భూములను అమ్మడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని. 6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం అని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ సర్కార్ ప్రజాస్వామ్యతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై కిరాతకంగా దాడి చేసి పోలీసులను ప్రయోగించడం సరైంది కాదని వెంటనే భూముల వేలాన్ని ఆపాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల శివకుమార్, అజయ్ బత్తిని సందీప్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు..

**దేవరకద్ర, మార్చి 31 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులకు మండల బీఆర్ఎస్ నాయకులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెటి నరసింహ రెడ్డి, నాయకులు మున్నూరు బాలరాజ్, కొండ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉస్కిల్ల వెంకట్ రాములు, కృష్ణారెడ్డి తదితరులు ఈద్గా వద్దకు వచ్చి ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# అయ్యో రైతన్న నీకు ఎన్ని కష్టాలు

### నీటి ట్యాంకులతో పొలానికి నీరు సరఫరా చేస్తున్న మోటే నరేష్ యువరైతు

**రామన్నపేట మార్చి 31 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**



రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన యువరైతు మోటే నరేష్ తన పంట పొలం నీరు లేక ఎండిపోవడం చూసి చలించిన ఒక్కొక్క ట్యాంకు సుమారు 1000 రూపాయల ఖర్చుతో ప్రతిరోజు వేల రూపాయల ఖర్చు చేసి తన పంట పొలాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు గ్రామంలో మూడు ప్రధాన కాలువలు ఉన్న ఆ మూడు కలవల ద్వారా నీరు రాక గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటుపోయి ఉన్న బోరు ఎండిపోయి లక్షల రూపాయల ఖర్చు చేసి అయినా సరే అప్పు అయినా బువ్వ పెట్టే భూమాతను వరి పొలాన్ని కాపాడుకోవాలని ప్రయత్నంతో అప్పుచేసి తన పంట పొలాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు గవర్నమెంట్ ఇప్పటికైనా కళ్లు తెరిచి ధర్మారెడ్డి పిల్లాయిపల్లి ప్రాణహిత చేవెళ్ల కాలువలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి తక్షణమే నీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# భద్రాచలంలో రేపు మంత్రి తుమ్మల పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ప్రజా అక్షరం) మార్చి 31:**




తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం నాడు భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ ఒకటో తారీకు ఉదయం 10 గంటలకు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపడుతున్న కరకట్ట పనులను పర్యవేక్షిస్తారని, ఉదయం 10:30 కు మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా శాఖల అధికారులతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, సంబంధిత అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలతో ఈ సమావేశమునకు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# కేంద్రం నిధులతో గ్రామాల అభివృద్ధి

**రాజన్న సిరిసిల్ల జిల్ల/గంభీరావుపేట/మార్చి 31 (ప్రజా అక్షరం)**

గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో C.C రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన బీజేపీ నాయకులు ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ ద్వారా రజుపేట గ్రామంలో C.C రోడ్ల నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు చేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి.మండల అధ్యక్షుడు గంట అశోక్.మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్.కోడే రమేష్.బీజేవైఎం జిల్లా నాయకులు శ్రవణ్ యాదవ్. రాజుపేట బుత్ అధ్యక్షులు హనుమాన్లు యాదవ్.సీనియర్ నాయకులు సర్వోత్తమ్.ఎర్ర భాస్కర్.దేవరాజు. గుర్రం నాగరాజు. అన్వేష్. అఖిలేష్. గణేష్ రెడ్డి. రమేష్. డాక్టర్ సత్యనారాయణ.అంజన్ రావు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కోటి తలంబ్రాల దీక్షలో మాజీ సర్పంచ్ రాములుగౌడ్ దంపతులు

### గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు

### ప్రతి ఇంటిలో కోటి తలంబ్రాలు దీక్ష ఓ యజ్ఞంలా జరుగుతుంది

**గజ్వేల్ మార్చి31(ప్రజా అక్షరం):-**

భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో సోమవారం నాడు మార్కుక్ మండలం అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేసి రామభక్తిని చాటుకున్నారు.అనంతరం మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ దంపతులు మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కళ్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.





Printed, Published and owned by bhupathi; Srinivas , H.NO-1-111,village burugupally, Mandel Rajapet,District Yadhagiri Bhuvanagiri, Telangana-508105 Editor; BhupathiSrinivas, RNA Tel Tel 20684